



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు 8




# ష..గప్‌చుప్

- ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర
- ఓటర్లను ఆకర్శించే వ్యూహాలు
- జిల్లాలో రేపే రెండో విడత పోలింగ్

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : రెండో విడత ఎన్నికల ప్రచారం శుక్రవారం ఐదు గంటలకు ముగిసింది. రంగారెడ్డి జిల్లాలో వారం రోజుల పాటు పల్లెలో హోరెత్తిన ప్రచారం ముగిసిపోగా, పోటీలో ఉన్న సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటుకు నోటు, ఇంటింటా మద్యం పంపిణీకి ఏర్పాట్లు చేసుకున్నారు. ఎన్నికల ఉత్సాహం క్రమంగా టెన్షన్‌గా మారుతోంది. ప్రచార డబ్బులు మోగడం, ఆగిపోవడంతో ఇప్పుడు అభ్యర్థులు, కార్యకర్తలు పోలింగ్ రోజు కోసం ఆత్రుతగా ఎదురు చేస్తున్నారు. ఈనెల 14న రెండో విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రెండో విడత గ్రామ పంచాయతీ పోలింగ్ నిర్వహిస్తారు. రెండో విడతలో 178 సర్పంచ్ స్థానాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 165 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 499 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే 1540 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 1306 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 3508 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. రెండో విడతలో పోలింగ్ జరిగే పంచాయతీల్లో పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు మద్యం దుకాణాలు

మిగతా 2లో

## రేపే 2వ విడత
# పోలింగ్

- పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలి
- అధికారులు సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): జిల్లా లో రెండవ విడత పోలింగ్ జరిగే మండలాలో అధికారులు నిబంధనలు పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని, రేపు ఉదయం 8.00 గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లకు చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ సూచించారు. శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెండవ విడత ఎన్నికలు జరిగే 7 మండలాల ఏం పి డి ఓ లు, తహసిల్దార్లు, స్పెషల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో పోలింగ్ సిబ్బంది సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. రెండవ విడత పోలింగ్

మిగతా 2లో




. వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌ప్రతీక్ జైన్



## మన్నెగూడ గ్రామకంఠం భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

2లో

# సోదర మేలుకో... ఓటు విలువ తెలుసుకో








- సామర్థ్యవంతమైన నాయకత్వం లేకుండా మంచి సమాజం ఏర్పడలేదు
- నీ ఓటు అంగట్లో సరుక...ఓటు ధర పలకడానికి
- ఓటు అనే రెండు అక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉంది తెలుసా ?
- చౌడాపూర్ మండల కేంద్రంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమైనటేనా..

2లో

## బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణకు మరో రూ.2.25 కోట్లు మంజూరు

"అభివృద్ధి పనులకు కొత్త ఊపు.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలన"



2లో

# సోదర మేలుకో... ఓటు విలువ తెలుసుకో




**చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఓటర్లను డబ్బులు,మద్యం వంటి వాటికి ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను వేల రూపాయలు పెట్టి కొనడం ఏంటి... అని పలువురు యువకులు ప్రశ్నిస్తూ మాలాంటి యువకులు రాజకీయంలో ప్రవేశించాలంటే కోట్ల రూపాయలు వేచించాల్సిందేనా అని చౌడాపూర్ మండల పరిధిలోని గ్రామాలలో యువతలో డబ్బు,మద్యం గురించి హాట్ టాపిక్ గా మారింది.పలువురు యువకులు తమ మాట రూపంలో వ్యక్త పరుస్తున్న మాటలు... డబ్బు,మాధ్యం వల్ల ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటు వేసే సంస్కృతిని కోల్పోతున్నారు. నేడు ఓటు ఒక సరుకుగా,ఎన్నికల వ్యవస్థ ఒక మార్కెట్‌గా మారింది. ఓటర్లు ప్రలోభాలకు గురికావడమే దీనికి కారణం.ముఖ్యంగా డబ్బు, మద్యంతోపాటు రకరకాల కానుకలతో రాజకీయ నాయకులు ప్రజల ఓట్లను కొల్లగొడుతున్నారు.ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.రాజకీయాల్లో నేరస్థుల సంఖ్య కూడా విపరీతంగా పెరుగుతుంది. మరోవైపు ప్రజాఅవసరాలు తీర్చే సమర్థ ప్రజాప్రతినిధులు రాజకీయాల్లో అరుదుగానే కనిపిస్తున్నారు. భారత రాజ్యాంగం సార్వత్రిక వయోజన ఓటు హక్కును కల్పించింది.తద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడిన్ని ప్రజాస్వామ్యంలో భాగం చేసింది.రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక,ఆర్థిక,సమానత్వాన్ని సాధించాలని, రాజ్యాంగం యొక్క లక్ష్యం కూడా అదేనాని,రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26,1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారని సూచించారు. దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత ఓటు విలువ తెలుసుకొని సామర్థవంతమైన రాజకీయ నాయకుని ఎన్నుకొని గ్రామాలలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించుకొని అభివృద్ధి సాధించాలని పలువురు యువకులు ప్రజలకు సూచించారు.

## మన్నెగూడ గ్రామకంఠం భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు



**తుర్కయంజాల్ మేజర్ న్యూస్,( డిసెంబర్ 12 ) :** ప్రభుత్వ, గ్రామకంఠం భూములను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తుర్కయంజాల్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ సర్కిల్ పరిధిలోని మన్నెగూడ గ్రామంలోని గ్రామకంఠం భూమి లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన , అక్రమ నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణకు మరో రూ.2.25 కోట్లు మంజూరు



**బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** బడంగ్ పేట్ కేంద్రంలో బాలాపూర్ పెద్ద చెరువును ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా సందర్శించి, చెరువు పరిసర పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో గతంలో చెరువు అభివృద్ధికి రూ.4 కోట్లు ఖర్చు అయ్యాయి, మిగిలిన సుందరీకరణ కోసం 2021లో గత ప్రభుత్వం పంపిన ప్రపోజల్ ఆధారంగా ఇప్పుడు అదనంగా రూ.2 కోట్లు 25 లక్షల నిధులు మంజూరు కావడం సంతోషకరం అని ఎమ్మెల్యే తెలిపారు. హెచ్ఎండీఏ ఉన్నప్పుడు చెరువు ఆకర్షణీయంగా మారిందన్నారు.

చెరువులో డ్రైనేజీ నీరు చేరకుండా ప్రత్యేక ట్రంక్ లైన్, ఎస్టీపీ, చెరువు చుట్టూ బండ్ ఏర్పాటు, ల్యాండ్ స్కేపింగ్ వంటి పనులు నాణ్యతతో చేపట్టడం వల్ల చెరువు ఒకప్పుడు అందంగా వెలిగిందని ఆమె గుర్తుచేశారు.తాజాగా చెట్లకు నీరు పెట్టకపోవడం, గడ్డి పొడి కావడం, చెరువు పరిసరాలు చెత్తతో నిండిపోవడం దురదృష్టకరం అని ఎమ్మెల్యే సబితా రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ ఉన్నప్పుడు రోజూ శుభ్రత, పర్యవేక్షణ జరిగేది%ౌ% ఇప్పుడీ పరిస్థితి రావడం బాధాకరం" అని వ్యాఖ్యానించారు.ఆమె అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేస్తూ, ఇక్కడ ఒక వాచ్మెన్తో చెరువు చుట్టుప్రక్కల రోజువారీ పరిశుభ్రత,వీధి దీపాలను ఎప్పటికప్పుడు రిపేర్ చేయడం, సుందరీకరణ పనులను తక్షణమే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. చెరువు చుట్టూ ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) మార్కింగ్ స్పష్టంగా అమలు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి.ఇ, ఏ.ఇలకు ఈ అంశాలపై ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, చిగురింత శ్రీరామ్ రెడ్డి, తిమ్మని గిరేష్, గోపాల్ నాయక్, మున్నా, రిథన్ రెడ్డి, పాండు, గిరి ముదిరాజ్, బడంగ్పేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, మీర్ పేట్ సర్కిల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ష్.. గప్ చుప్..!

**మొదటిపేజీ తరువాయి...**
బంద్ చేయనున్నారు.

**కోడ్ ఉన్నా లేనట్టే..?**

పల్లెపోరును పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుచేయడంతో పాటు మద్యం, నగదు పంపిణీ అడ్డుకునేందుకు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలను నియమించింది. వీటికి తోడు తనిఖీ కేంద్రాలను ప్రారంభించిన ప్రయోజనం లేకుండ పోయింది. పల్లెల్లో మద్యం, నగదు పంపిణీకి అడ్డుకట్ట వేయలేకపోతోంది. ఓటుకు నోటుగా బావిస్తూ అభ్యర్థులు గెలుపు కోసం ఖర్చుకు వెనకాడడం లేదు. చిన్న చిన్న గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు రూ. వెయ్యి నుంచి రెండు వేలు, మేజర్ గ్రామ పంచాయతీలు, జనరల్ స్థానాల్లో రూ.5–10 వేల వరకు పంపిణీ చేస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు రవాణా ఖర్చులతో పాటు నజరాలు ఇచ్చి రప్పించుకుంటున్నారు. దీంతో ఉపాధి, ఉద్యోగం, చదువుల కోసం వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇళ్లకుచేరడంతో పల్లెల్లో సందడి కూడా కనిపిస్తోంది.

**టెన్షన్.. టెన్షన్..**

జిల్లాలో పంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. రెండో విడతలో పోటీ పడుతున్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేసిన ఓటు అనుకూలిస్తుందా లేదా అనే టెన్షన్ మాత్రం అభ్యర్థులను వీడటం లేదు. చలిని సైతం లెక్క చేయకుండా ఓటర్ల చుట్టూ పరుగులు తీస్తూ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈనెల 14న ఓటర్ల భవితవ్యం తేలిపోతుంది. ఓటర్లలోనూ గెలుపోటములపై ఆసక్తి ఏర్పడింది.

# రేపే 2వ విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి...**
ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న 7 మండలాలు బంట్వారం ,మోమిన్ పెట్,మర్పల్లి,వికారాబాద్,ధరూర్ ,కోట్ పల్లి, నవాబ్ పెట్,మండలాల ఎనికల అధికారులు, సిబ్బంది అందరు 13 వ తేదీ ఉదయం 8.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, బ్యాలట్ బాక్స్ లు తీసుకొని, మధ్యాహ్న భోజనం అనంతరం పోలింగ్ మెటీరియల్ ను తీసుకోని పోలింగ్ కేంద్రాలకు వెళ్ళాలని సూచించారు.. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్ల చేయాలనీ కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాలలో లైట్స్, సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. గుర్తింపు లేని వ్యక్తులు ఎవ్వరిని పోలింగ్ కేంద్రం లోకి అనుమతించరాదని, ఎన్నికల పోలింగ్ అనంతరం ఎన్నికల నియమ నిభందనల మేరకు 2.00 గంటలకే కౌంటింగ్ మొదలు పెట్టాలని, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. మండలం వారీగా ఏర్పాట్లు ఎలా చేస్తున్నారు మండలం వారిగాసంబంధిత అధికారులతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుదీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి పి ఓ జయసుధ, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# నిశ్శబ్ద కాలం అమలు

- ఎలాంటి ప్రచారాలు చేయరాదు
- ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)**: రేపు 2వ విడత పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలలో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రేపు 2వ విడత పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రెండవ విడత బంట్వారం, మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలాలలో జరిగే ఎన్నికల సందర్భంగా రేపు (14 వ తేదీన) పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 12 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 14.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు. ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో
# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్ కుమార్



**బసిరెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్ కుమార్**

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 12).** ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్లవి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నమూనా బ్యాలెట్ పత్రాలను చూయిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తరపున పోటిచేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి సహకారంతో బసిరెడ్డి పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ నెల 17 తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లవి విజయ్ కుమార్.

## జిల్లాలో 2వ దశ ఎన్నికలకు
# కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)**: వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలో రేపు జరగనున్న రెండో విడత పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా తెలిపారు. వికారాబాద్ సబ్ డివిజన్‌లోని వికారాబాద్, బంట్వారం, మోమిన్ పేట్, మర్పల్లి, ధరూర్, కోటపల్లి, నవాబ్ పేట్ మండలాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభం అయ్యిందని పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వాడకం, ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు నిర్వహించడం నిషేధించబడిందన్నారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు అన్నారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై, అలాగే మద్యం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలు పంపిణీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే 'షీట్' కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిషేధించబడ్డాయని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి...

- గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.
- మన్నెగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దరక్షన్ తమన్న అజీమ్ పటేల్



**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 12):** ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి దరక్షన్ తమన్న అజీమ్ పటేల్ ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే జిల్లాలోని మన్నెగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు. సర్పంచ్‌గా గెలిపించండి..

**దరక్షన్ తమన్న అజీమ్ పటేల్:**

1.వైయస్సార్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,సిసి రోడ్డు పనులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తానని పేర్కొన్నారు.

2.ఉర్దూ మీడియం స్కూల్ నుండి చెంచుపల్లి వరకు వెళ్లే కంత దారిని రోడ్డు వేసి రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువ నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

3.గ్రామంలో తాగునీరు,వీధి దీపాలు సిసి రోడ్డు పనులు చేపడతామన్నారు.

4. గ్రామంలో ప్రధాన కూడలిల వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు.

5.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్లు, రేషన్ కార్డులు,మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు అందేలా చూస్తానని తెలిపారు.

6.వైయస్సార్ కాలనీలో చెత్త తీయడానికి ఆటో ట్రాలీ ఏర్పాటు చేస్తానని భరోసా కల్పించారు.

7.ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతానని తెలిపారు.

8.గ్రామస్తుల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.

9.వచ్చే ఐదేళ్లలో గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తనకు ఏ అధికారం లేకపోయినా గ్రామం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు విన్నవించారు.ఈనెల 17న జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మణికొండలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః మణికొండ మున్సిపల్‌లోని నెమలినగర్ దండుగ లక్ష్మి శ్రీనివాస్ (మాజీ అధ్యక్షులు) వారి కుమారుడు కుమార్, చంటి అద్వర్యంలో శివాలయం దేవాలయంలో పూజ తదనంతరం అయ్యప్ప స్వామి మహ పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, షేక్‌ఆరిఫ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, శ్రీధర్, బిందు దేవి ప్రియ, తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించి గెలిపించండి.. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- సర్పంచ్‌గా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కసిరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌ల సహకారంతో ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందేలా శాయశక్తులా కృషి
- బ్రాహ్మణపల్లిలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్



బ్రాహ్మణపల్లి సమగ్రాభివృద్ధికి చేపట్టే కార్యచరణ వివరిస్తున్న సర్పంచ్ అభ్యర్థి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): ప్రజలంతా తనను ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ బ్రాహ్మణపల్లి సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి జెల్ల యాదయ్యగౌడ్ (సి.ఎం) అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి, గ్రామాలు, తాండాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నందున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో గ్రామపంచాయతిలో ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు , సంక్షేమ పథకాలు మంజూరుచేయిస్తామని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. ఈమేరకు బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నారకట్ల వెంకటయ్యయాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ రాజగోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్ల కొండల్‌గౌడ్, సిరగోని సత్యంయాదవ్, ఇంద్రారెడ్డి, జెల్ల పెద్ద రమేష్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలంతా సర్పంచ్ అభ్యర్థి జెల్ల



యాదయ్యగౌడ్‌కు మద్దతుగా ప్రచారంలో మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు

యాదయ్యగౌడ్‌తో పాటు కాంగ్రెస్ మద్దతు వార్డుసభ్యుల అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామి ఇచ్చారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ తన గెలుపు ప్రజల గెలుపని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి జరుగాలంటే కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు విజయం సాధించాలన్నారు. ఈనెల 17న ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా పాల్గొని ఫుట్‌బాల్ గుర్తుకు ఓటువేసి సర్పంచ్‌గా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గ్యార వెంకటమ్మమహేందర్, కట్ట యాదయ్య, రాజమోని అనితఅంజియాదవ్, గ్యార నర్సింహ్మ, గోరటి చెన్నమ్మ తిరుపతి, కలగోని స్వాతియాదగిరిగౌడ్, గ్యార మహేష్, ఎం.డి కరీం, సిరగోని జంగయ్యయాదవ్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్‌పల్లిలో కలపాలి

★ జల్ పల్లి డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్లు, జల్ పల్లి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలపాలని బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సుక్క శివకుమార్ జిహెచ్ఎంసి జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం మాజీ కార్పొరేటర్లు, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిహెచ్ఎంసి విలీనలో భాగంగా మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడిపల్లి ప్రాంతానికి సంబంధించిన అతి పురాతన, ప్రాచీనమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం, బాలాజీ కాలనీలను పహాడీ షరీఫ్ డివిజన్ లో కలిపారని, దీంతో తమ గ్రామానికి, ఆలయానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. జిహెచ్ఎంసి విలీన ప్రక్రియలో భాగంగా మార్పులు చేసి, మామిడిపల్లి ప్రాంతాన్ని పూర్తిగా జల్ పల్లి డివిజన్ లో కలిపేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, జల్ పల్లి యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం దూళిపాళ పలువురు నాయకులతో కలిసి శుక్రవారం జిహెచ్ఎమ్‌సి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లోని ఆస్తి విలువలు అంచనా ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారని, హైద రబాద్‌లో మాత్రం నెలసరి కిరాయి ప్రాపర్టి ట్యాక్స్ ప్రకారం వసూలు చేస్తున్నారని, హైదరబాద్ లో ఓటరు నమోదు ఒక పద్దతి ప్రకారం ఉన్నవని, అందుకు బిన్నంగా మణికొండలోని కుటుంబ సభ్యుల ఓట్లు తలా ఒక పోలింగ్ స్టేషన్‌లలో ఉన్నాయని వాటిని సరిచేయాలని కొరారు. మున్సిపల్‌లోని అక్రమకట్టడాలకు అదుపు లేకుండా పోయిందని వాటిని కట్టడి చేయాలని కొరారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సానూకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, షేక్‌ఆరిఫ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, శ్రీధర్, బిందు దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు మండలంలో ఉప సర్పంచులు వీరే...







కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12): గురువారం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచులు గెలుపోందిన అనంతరం ఉప సర్పంచులను ఆయా గ్రామాల్లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. మండల పరిధిలోని ఆగిర్యాల ఉప సర్పంచ్‌గా బడికెల మహేశ్, అయోధ్యాపూర్ ఉప సర్పంచ్‌గా సలావత్ బుజ్జి, భైరంపల్లి ఉప సర్పంచ్‌గా కుంటోళ్ల నరేష్, చిన్న ఎల్కిచర్ల ఉప సర్పంచ్‌గా చక్కని మహేశ్, గంగన్నగూడ ఉప సర్పంచ్‌గా పల్లె హనుమంత్, కొందుర్గు ఉప సర్పంచ్‌గా చిప్ప చంద్రశేఖర్, లాలాపేట్ ఉప సర్పంచ్‌గా గంగాపురం రవిచందర్ రెడ్డి, మహాదేవ్‌పూర్ ఉప సర్పంచ్‌గా గోపిగడ్డ బాల్‌రాజ్, ముట్పూర్ ఉప సర్పంచ్‌గా మామిడిపల్లి సరిత, పర్వతాపూర్ ఉప సర్పంచ్‌గా ఎం దామోదర్‌రెడ్డి, పులుసుమామిడి ఉప సర్పంచ్‌గా ఎండి గౌస్, రేగడిచిల్కమర్రి ఉప సర్పంచ్‌గా జమాల్‌పూర్ నరేందర్, శ్రీరంగాపూర్ ఉప సర్పంచ్‌గా సయ్యద్ ముస్తాఫా, తంగళ్లపల్లి ఉప సర్పంచ్‌గా దివిటి రాము, ఉమ్మెంత్యాల ఉప సర్పంచ్‌గా పి లక్ష్మయ్య, ఉత్రాస్‌పల్లి ఉప సర్పంచ్‌గా ఎండి అలీం, వెంకిర్యాల ఉప సర్పంచ్‌గా పాత్లావత్ రమేష్, విశ్వనాథ్‌పూర్ ఉప సర్పంచ్‌గా జి రాజా నర్సింహ్మారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహాపడి పూజ

★ పాల్గొన్న అందెల శ్రీరాములు,బొక్క నర్సింహ్మారెడ్డి





మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు12): రావిరాలలో కత్తి స్వామి అంబోజి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ , మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్,రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, తుక్కుగూడ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్‌లు పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, శివకుమార్‌గౌడ్ , భాస్కర్ యాదవ్, అంబోజి నవీన్‌యాదవ్, రమేష్ యాదవ్,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

–అభివృద్ధి చేస్తా –సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) ః కుమ్మెర సర్పంచ్‌గా తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి చెన్నోళ్ల భాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కుమ్మెర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాభివృద్ధే నా లక్ష్యం.... గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు, గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. యువత, మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు తను అండగా ఉండి ఎల్లావేళలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి దీవించాలని కోరారు.

సూర్య
www.suryaa.com



# తాండూరు సెగ్మెంట్‌లో సత్త చాటిన బిఆర్ఎస్ సర్పంచ్‌లు

- పెద్ద జీపీలు గులాబీ ఖాతాలోకి
- ముమ్ముందు ఎమ్మెల్యే బుయ్యానికి పట్నంకు పట్టిన గతే జరుగుతుంది
- తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** తాండూరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్‌లు, వార్డు మెంబెర్స్ అధికంగా గెలుపొందారు అని, కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్ని దౌర్జన్యాల కు పాల్పడిన మా పార్టీ శ్రేణులు గట్టిగా నిలిచారు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పైలెట్ మాట్లాడుతూ తమ పార్టీ బలపర్చిన అభ్యర్థులు రంగంలో ఉండకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు బెదిరింపులకు పోలపడ్డారు అని అన్నారు ఎన్ని బెదిరింపులు, దౌర్జన్యాలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నిలబడ్డారు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉన్న గ్రామాల్లోనే ఆ పార్టీ మట్టిలో కలిసిపోహింది అని. తమ పార్టీ బలపరిచిన వారు గెలుపొందారు అని అన్నారు. తాను ప్రజలకు అందుబాటులో లేను అని కాంగ్రెస్ వాళ్ళు చిల్లర మాటలు అంటున్నారు అని, తాను గతంలో ఎమ్మెల్యే కాకముందు నుండే ఏళ్ల నుండి తాండూరు ప్రాంతం ప్రజలకు అందుబాటులో ఉన్నాను అని పేర్కొన్నారు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కరోనా మమ్మరి మూడేళ్లు ఉన్నదని తాను రెండేళ్ల టైంలోనే కోట్లాది రూపాయల నిధులతో ఎన్నో అభివృద్ధి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

పనులు చేశాను అని, ఇప్పుడు కూడా గతంలో మంజూరైనా నిధులతోనే వివిధ పనులు సాగుతున్నాయి అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి అభివృద్ధి పై శ్రద్ధ లేదు అని కేవలం కమిషన్ల పైన నే ఉంది అన్నారు ముమ్ముందు మనోహర్ రెడ్డికి గతంలో పట్నం మహేందర్ రెడ్డికి పట్టిన గతే పడుతుంది అని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని. అన్నారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు శ్రీశైల రెడ్డి. రాజు గౌడ్, నర్సి రెడ్డి. వీరేందర్ రెడ్డి, రామ లింగ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వండి..

## కాంగ్రెస్ నాయకులు జి. వెంకట్ రాములు...



కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు జి. వెంకట్ రాములు.

**పరిగి. మేజర్ న్యూస్, (డిసెంబర్ 12):** కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలుకు గడిసింగాపూర్ ప్రజలు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు జి.వెంకట్ రాములు అన్నారు. శుక్రవారం సర్పంచ్ అభ్యర్థి నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన లో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పించి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# సిఎం రేవంత్ ఇలాకాలో కాంగ్రెస్ హవా...

## పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు






**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 12):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో కొడంగల్ మండలంలో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్‌గా గెలుపొందారు. కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో టేకుల్‌కోడ్ సర్పంచ్ అభ్యర్థి చింతకింద రాజు, వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. మిగతా 24 పంచాయతీలకు జరిగిన ఎన్నికలు నిర్వహించారు. ఎరన్‌పల్లిలో బొడ్రాయి వెంకటయ్య, ఉడిమేశ్వరంలో కుమ్మరి శ్రీనివాస్, చిన్ననందిగామలో కర్ణం దత్తాత్రేయ రావు, పర్సాపూర్‌లో కన్నం రాధమ్మ, హస్నాబాద్‌లో తూర్పు పద్మమ్మ, హుసేన్‌పూర్‌లో అంజిలయ్య, పెద్దనందిగామలో చెన్‌బస్‌కుమార్, పలుగురాళ్ల తండాలో మోతిలాల్, అంగడిరైచూర్‌లో సౌభగ్యలక్ష్మి, పాటిమీదిపల్లిలో వార్ల కవిత, భవన మ్మ తండాలో లక్ష్మిబాయి, రావుల్‌పల్లిలో పద్మమ్మ, రుద్రారంలో ఎల్లప్ప, అన్నారంలో బైండ్ల నర్సప్ప, పోచమ్మ తండాలో మూడవత్ సునీత, చిట్లపల్లిలో జ్యోతి, ఖాజఅహ్మద్‌పల్లిలో ఎల్.అనురాధ, లక్ష్మిపల్లిలో బీ.లక్ష్మమ్మ, నాగారంలో ప్రశాంత కుమారి, కస్తూర్‌పల్లిలో లక్ష్మణ్‌గౌడ్, ఇందనూర్‌లో జీ.నర్సప్ప, బోయపల్లి తండాలో రమేశ్‌నాయక్, ఇండిపెండెంట్ అభ్యర్థులు సంగాయిపల్లిలో రిటైర్డ్ హెచ్‌ఎం హన్మయ్య, ప్యాలమద్దిలో యాసర్ మొహ్మద్ గెలుపొందారు.













## మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌కి వినతిపత్రం..

మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)ః మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ గ్రామ పంచాయితీలుగా ఉంటున్న సమయంలో స్థానిక ప్రజల అనుకూలతలతో మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌గా ఏర్పడడం సబబే. ప్రస్తుత తరుణంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా ఔటర్ రింగ్‌రోడ్ వరకు ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్‌ఎమ్‌సిలో విలీనం చేసే పరిధి చట్టబద్ధత కాదని, పెరిగిన జనాభాకు దామాషా ప్రకారం, పరిపాలనా సౌలభ్యం కోరకు మణికొండలో కనీసం 6 వార్డులు ఏర్పరచడం దుర్భరమమని అభ్యతరం వ్యక్త పరుస్తూ ఆర్యవైశ్య అఫిషీయల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ తదితరులతో కలిసి మణికొండ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్రటరీ సాయిరాం, మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి, మహిళా విభాగం ఫైనాన్స్ సెక్రటరీ దేవి ప్రియ మరియు గోపాల్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి గ్రామ సేవకుడిగా పనిచేస్తా

**బండ రావిరాల సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయకుమార్**



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : అవకాశం ఇవ్వండి గ్రామ సేవకుడిగా పని చేస్తానని బండరావిరాల సర్పంచ్ అభ్యర్థి కంది కంటి విజయకుమార్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన శుక్రవారం తన నివాసంలో మానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... అవకాశమిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో ట్యూషన్ పాయింట్లు, డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తామన్నారు. గుండోజి రంగదాస్ సేవలకు గుర్తుగా విద్యా నిధిని ఏర్పాటుచేసి ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామానికి అన్ని రూట్లలలో బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. గ్రామంలో కోతులు, వీధి కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. రైతుల కోసం శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. గ్రామానికి ఉచిత వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు స్వయం ఉపాధి, ఆర్థిక ప్రోత్సాహాన్ని కల్పిస్తామన్నారు. తనను గెలిపిస్తే అన్ని వర్గాల సహకారంతో గ్రామాన్ని ప్రగతి పదంలో నడిపిస్తానని అన్నారు. అనంతరం గ్రామంలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ గ్రామ పంచాయతీలు బలోపేతానికి కృషి చేయాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ కి నూతనంగా విధులు చేపట్టిన సీఐ బి. సంజీవ సార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల సురేశ్ %–% ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్ నూతన వచ్చిన సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈసందర్భంగా రాచమల్ల సురేష్ మాట్లాడుతూ... సీఐ సార్ సేవలు శంషాబాద్ కి ఎంతో అవసరం అందుకే మనమందరం సహకరించాలని కోరారు. శంషాబాద్లో సర్పంచ్ లుగా ఎన్నటికైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆకాంక్షించారు. శంషాబాద్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శంషాబాద్ మండల గ్రామ పంచాయతీలు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

## జనవరి 28 నుండి రాగన్నగూడలో జరిగే మహారుద్ర సహస్రచండియాగంను విజయవంతం చేయండి : మెల్లూరి నవీన్ శర్మ



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 12 ) : తుర్కయంజాల్ సర్కిల్ పరిధి రాగన్నగూడలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీవరకు శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మహారుద్ర సహస్రచండీయాగం నిర్వహించనున్నారు. రాగన్నగూడ కరెంట్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఓపెన్ గ్రౌండ్‌లో ఈ యాగం జరగనుంది. మెల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఈ యాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. యాగానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం స్థానికులతో కలిసి నవీన్ శర్మ పరిశీలించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే ఈ యాగంలో సుమారు లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. 200మంది బ్రాహ్మణులతో అత్యంత నిష్టతో నిర్వహించబోతున్నామన్నారు. ప్రతిరోజు 2500 మందికి అన్నప్రసాదం, సాయంత్రం స్నాక్స్ ఇస్తామన్నారు. ఐదు రోజుల పాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. యాగానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మహత్తర యాగంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నవీన్ శర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి నర్సింహా రెడ్డి, బాకారం నర్సింహా రెడ్డి, రమేష్ రెడ్డి, ఎల్మటి జెయేందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి పరిధి, శ్రీరామ కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో, విషయం తెలుసుకున్న స్థానిక మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ శుక్రవారం జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రామ్ సహకారంతో జిహెచ్ఎంసి సిబ్బంది గల్ఫర్ మెషిన్ సహాయంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ. జిహెచ్ఎంసి పరిధిలోని జల్ పల్లి, శ్రీరామ కాలనీ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తున్నానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధి కొరకు నాయకుడిలా కాకుండా సేవకుడిలా ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. పదవులు ఉన్నా లేకున్నా కాలనీ అభివృద్ధి తన లక్ష్యమని తెలిపారు. అనంతరం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, స్థానిక ప్రజలు కె శ్రీకాంత్, మనోజ్ తదితరులు ఉన్నారు.

# నాగిల్ల గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధే లక్ష్యం

- ఉమ్మడి నాగిల్ల జి.పిలో లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే
- ప్రజలంతా ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే నాగిల్లను అన్నివిధాలుగా అభివృద్ధి చేసి చూపుతాం
- ఇంటింటి ప్రచారంలో నాగిల్ల కాంగ్రెస్ మద్దతు అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): ఉమ్మడి నాగిల్ల గ్రామపంచాయతిలో నాగిల్లతో పాటు కాట్రగానితాండ, కొర్రతాండల్లో అప్పటి కాంగ్రెస్ సర్పంచ్‌లు బొజ్జ నరేందర్‌రెడ్డి, పల్లేటి జంగయ్య, మాడ్గుల మాజీ వైస్ ఎంపిపి పాలకూర్ల అండాలు నారాయణగౌడ్‌ల ఆధ్వర్యంలో లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్లు నాగిల్ల గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ పాలకూర్ల స్వప్నగౌడ్ అన్నారు. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా నాగిల్ల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఈ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చినట్లు ఆమె గ్రామస్థులకు విన్నపించారు. ఈమేరకు మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ స్వప్నగౌడ్‌కు మద్ధతుగా సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ సర్పంచ్‌లుగా, కాంగ్రెస్‌కు చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా, ఎంపిటిసిలుగా, సింగిల్‌విండో పాలకవర్గసభ్యులుగా తమ పార్టీ ప్రజా ప్రతినిధులు నాగిల్ల అభివృద్ధికి నిస్వార్థంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్వప్నగౌడ్ వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం గ్రామాలు, తాండాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, తనను సర్పంచ్‌గా గెలిపిస్తే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి సహకారంతో నాగిల్ల గ్రామపంచాయతిలోని అన్నివార్డులలో అవసరమైనచోట అంతర్గత మురుగుకాల్వలు, సిసిరోడ్లు, అభివృద్ధి పనులు చేపట్టి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుంటామని భరోసానిచ్చారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న తిప్పని మాధవిరాంరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) ః రేగడిఘనాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిప్పని మాధవిరాంరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపు తనదన్నరీతిలో గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. అవ్వ.... తాత...అమ్మ,అక్క అంటూ నేను మీ వెంటా ఉంటా.... నన్ను దీవించండి .... అని ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు. మరోసారి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు. అందుబాటులో ఉండే నాయకుని గెలిపించుకుంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులకు భరోసా కల్పిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## ఐటిఐ చదువుతున్న విద్యార్థి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): ఇబ్రహీంపట్నం ప్రభుత్వ కళాశాలలో ఐటిఐ 1వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి ప్రాంతానికి చెందిన మంఖల లక్ష్మీపతికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అతని పెద్ద కుమారుడు మంఖల వరుణ్ (18) ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఐటిఐ 1వ సంవత్సరం చదువుతున్నాడు. ప్రతిరోజు లక్ష్మీపతి తన కొడుకును ఉదయం 7:30 గంటలకు దేవేందర్ నగర్ కాలనీ బస్ స్టాప్ వద్ద తన బైక్ పై దింపి వేస్తాడు. తర్వాత అతని కుమారుడు 3గంటలకు కళాశాల నుండి ఇంటికి తిరిగి వస్తాడు. అయితే ఎప్పటిలాగే ఈనెల 11న ఉదయం 7:30 గంటలకు లక్ష్మీపతి తన కొడుకును దేవేందర్ నగర్ కాలనీ బస్ స్టాప్ వద్ద దింపి, తన పనికి వెళ్ళాడు. అదేరోజు 11:30 గంటలకు లక్ష్మీపతి పనిమీద ఇబ్రహీంపట్నం వెళ్లగా, అక్కడ చదువుతున్న తన కొడుకు కాలేజీకి వెళ్ళాడు. కానీ అక్కడ తన కొడుకు కాలేజీకి రాలేదని తెలిసింది. దీంతో లక్ష్మీపతి తన కొడుకు మొబైల్ నెంబర్ కు కాల్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. తన కొడుకు గురించి స్నేహితులు, బంధువుల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో లక్ష్మీపతి పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పెద్దేముల్ మండల
# నూతన సర్పంచ్‌లు వీరే...





పెద్దేముల్,
మేజర్ న్యూస్ (డిసెండర్ 12)ః
పెద్దేముల్ మండలంలో తొలి విడుత గ్రామ పంచాయతి ఎన్నికలు ముగిశాయి. ఇందుల్లో భాగంగా 38 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. గ్రామాల వారిగ ఎన్నికైన సర్పంచ్‌ల వివరాలు ఇలా.







సర్పంచ్ అభ్యర్థి మొగిలిగిద్ద మంజుల శ్రీశైలం

## అవకాశం ఇవ్వండి : గ్రామాభివృద్ధికి కృషి చేస్తా...
### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మొగిలిగిద్ద మంజుల శ్రీశైలం

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** బసిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్‌గా తనకు అవకాశం ఇవ్వండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మొగిలిగిద్ద మంజుల శ్రీశైలం అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బ్యాలెట్ నమూనా పత్రాలను ఓటర్లకు చూపిస్తూ ఓట్లను అభ్యర్థించారు. తమకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై వేటు వేసి గెలిపిం చాలని ఓటర్లను కోరారు. గ్రామ ప్రజలకు సేవ చేయడానికి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.



గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి మొగిలిగిద్ద మంజుల శ్రీశైలం.



## ఎస్.సి/ఎస్.టి యాక్ట్ హత్య కేసులో ఇద్దరికి 'రెండు సార్లు యావజ్జీవ కారాగార శిక్ష' : వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): ఎస్.సి/ఎస్.టి యాక్ట్ మరియు హత్య కేసులోని ఇద్దరు నేరస్థులకు 'రెండు సార్లు యావజ్జీవ కారాగార శిక్ష' పడినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. వికారాబాద్ జిల్లా, నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2014 సంవత్సరంలో గంగ్యాడ నాగమణి ఫిర్యాదు మేరకు, తన భర్త ప్రభాకర్ ను పాత కక్ష్యలు మనసులో పెట్టుకొని కొట్టి చంపినారు అనే ఆరోపణపై నమోదు అయిన హత్య మరియు ఎస్సీ, ఎస్టీ చట్టం కేసులో తుది తీర్పు వెలువడింది. ఈ కేసులో నేరస్థులుగా తేలిన ఇద్దరు నిందితులు – ఎ1) కొత్తపల్లి లక్ష్మి మరియు ఎ2) కొత్తపల్లి సత్యనారాయణ కు రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్‌లోని ప్రత్యేక న్యాయస్థాన జడ్జ్ఎం. భవాని కీలక తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఇట్టి కేసులోని హత్య నేరం లో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదుతో పాటు తల 15,000 రూపాయలు జరిమానా, మరియు ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్‌లో కూడా ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ విధంగా ఇద్దరు నిందితులకు రెండు సార్లు యావజ్జీవ కారాగార శిక్ష (జీవిత ఖైదు), ఒక్కొకరికి మొత్తం 30,000 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఈ కేసు యొక్క విచారణ మరియు న్యాయస్థానంలో వాదనల కోసం కృషి చేసిన పిపి ఎస్. ప్రతాప్ రెడ్డి, అదనపు పిపి జి. భద్రాద్రి ఈ కేసు యొక్క దర్యాప్తులో అనేక మంది విచారణాధికారులు (ఐ.ఓలు) వివిధ సమయాల్లో పాలుపంచుకున్నారు. మొదట ఎఫ్ఐఆర్ జారీ చేసిన 1వ విచారణాధికారి పి. శ్రీనివాస్, అప్పుడు నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ, 2వ విచారణాధికారి, ఏ.వి. రంగా రెడ్డి, అప్పుడు ఇంచార్జ్ డియస్ పి వికారాబాద్, 3 వ విచారణాధికారి అప్పటి వికారాబాద్ డిఎస్‌పి టి. స్వామి, ఈ కేసు యొక్క ప్రస్తుత సూపర్వైసింగ్ అదికారి ప్రస్తుత వికారాబాద్ డిఎస్‌పిఎన్. శ్రీనివాస్ రెడ్డి, , ప్రస్తుత మోమిన్ పేట్ సిఐ వెంకట్, ప్రస్తుత పోలీస్ స్టేషన్ అధికారి జి. పుండ్లిక్, కేసు యొక్క వివరాలను నిర్వహించడంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లు (సీడీఓలు) కె. నాగేశ్ ,ఎండి. షబ్బీర్ పాషా,బ్రీఫింగ్ – లైజనింగ్ ఆఫీసర్ ఎ. శ్రీనివాస్ గౌడ్ లను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.



# నేడు పరిగికి మంత్రి వివేక్ వెంకట స్వామి రాక...

### అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్కు శంకుస్థాపన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్...



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): పరిగి మున్సిపల్ పట్టణంలోని నస్కల్ గ్రామానికి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి రానున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మున్సిపల్ పట్టణంలోని నస్కల్ గ్రామంలో 2 ఎకరాల్లో రూ.45 కోట్ల తో నిర్మించబోతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్( ఏ టీసీ ) ను నేడు రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థులకు టెక్నాలజీ సంబంధించిన కోర్సులు అందించాలి మరియు ఉపాధి కల్పించాలని ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ఏ టీసీ కళాశాలలను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రెండు ఎకరాలలో నిర్మిస్తున్న ఈ భవనంలో అన్ని రకాల కోర్సులు అందుబాటులో ఉంచుతామని విద్యార్థులు నైపుణ్య కోర్సులు నేర్చుకున్న తర్వాత మన సమీపంలో నిర్మిస్తున్న లగచర్ల పారిశ్రామిక వాడలో పనిచేయుటకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా మొదటి



గ్రామపంచాయతీ విడత పోలింగ్ సందర్భంగా పరిగి నియోజకవర్గంలోని మాహ్మదాబాద్ గండేడ్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 75 శాతం సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారని సంతోషం వ్యక్తం చేశారు. మహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామ పంచాయతీలకు 17 కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇతరులు 5 గెలవడం జరిగిందన్నారు. గండీడ్ మండలము లో మొత్తం 27 స్థానాలకు కాంగ్రెస్ – 17, ఇతరులు – 10 సాధించారని తెలిపారు. ఈ విధంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారని రాబోయే మూడో విడత ఎన్నికల్లో కూడా పరిగె నియోజకవర్గంలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిగి నియోజకవర్గం లో 21 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లు ఏకగ్రీవం కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్కచెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పూడూరు మండలం సురేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరును ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

### సర్పచ్ అభ్యర్థి కసిరె విజయలక్ష్మీ వెంకటేష్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12) : ఆలూరు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కసిరె విజయలక్ష్మి వెంకటేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శుక్రవారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉంగరం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే.. సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. –ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలో ఆటపాటలతో హోరెత్తించారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఇప్పటి వరకు ఆదరించిన ఆలూరు ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): వికారాబాద్ జిల్లాలో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్ఓ మంగీ లాల్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతి నిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం : జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

**ఆరుట్ల మోడల్ పాఠశాలలో ఎన్నికల అధికారులకు శిక్షణ**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, పోలింగ్ విధులను సమర్థంగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఆరుట్ల మోడల్ పాఠశాలలో మూడో దశ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. నిబంధనలు పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని ఏ చిన్న తప్పిదానికి తావివ్వకూడదని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.పోలింగ్ మెటీరియల్‌ను జాగ్రత్తగా సరిచూసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఓటింగ్ విషయంలో గోప్యత పాటించాలన్నారు. ఎన్నికల పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన విధానాలను, ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ చేపట్టే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, ఎంఈవో రాందాస్, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఓపెన్‌డేకు భారీ సంఖ్యలో సందర్శకులు

### ఆసక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశంపై సదస్సు






కందుకూరు, మేజర్ న్యూస్ ( డిసెంబరు 12): ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్రవారం వేలాది మంది తో కిటకిటలాడింది. "రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్" అనే అంశంపై ప్రారంభమైన శుక్రవారం సెషన్ కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఏఐ,ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్–మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో యుఐడిఏఐ జి. సత్యనారాయణ, మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్



డిజిటల్, శ్రీనివాస్,సీటీవో అవికా, సీఈవో కిషోర్ ఉప్పలపాటి, లు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనతో, వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సును సందర్శించ వచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగు తుందని ఆ వెల్లడించారు. కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు,1000 ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- అభివృద్ధిని చూసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్



**కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 12):** కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, కొడంగల్ ప్రాంతంలో అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్ అన్నారు. కొడంగల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచ్‌లతో కలిసి శుక్రవారం కొడంగల్‌లో విలేకరుల సమావేశంతో మాట్లాడారు. కొడంగల్ మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి 25 స్థానాల్లో 25 మందిని ప్రజలు గెలిపించారన్నారు. ఎన్నికలకు ముందు కొడంగల్ నుంచి విద్యాసంస్థలు లగచర్లకు తరలిపోతున్నాయని, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని కొంత మంది కుట్రలు చేశారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ నాయకుల కుట్రలను పట్టించుకోకుండా అభివృద్ధిని చూసి అన్నీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించారన్నారు. కొన్ని గ్రామాల్లో ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన అభ్యర్థులు పార్టీ విధానాలకు వ్యతిరేకంగా బరిలో నిలిచారన్నారు. సర్పంచ్‌గా గెలిచిన అభ్యర్థులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలన్నారు. కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో అగ్రికల్చర్ యూనివర్సిటీ పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీకి సంబంధించిన తరగతులు కొడంగల్ పట్టణంలోని లాహోటీ కాలనీలో త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్‌లో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం వంద ఎకరాల భూమిని సేకరిస్తుందన్నా రు. వెటర్నరీ కళాశాలను కొడంగల్ మండలంలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో తర్వాత చర్చిద్దామని హామీ ఇచ్చారని తెలిపారు. లగచర్లలో 2వేల అసైన్డ్ భూములు ఉండటంతో అక్కడ పెద్ద మొత్తంలో కంపెనీల ఏర్పాటుకు సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. మొత్తం 6వేల ఎకరాలు భూమిని సేకరించి అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. లగచర్లలో 450 పడకల ఆసుపత్రిని ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

రాబోయే మూడు సంవత్సరాల్లో కొడంగల్ మండలం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు అధైర్య్య పడకుండా కాంగ్రెస్‌కు అండగా ఉంటూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజేలతో విజయోత్సవ ర్యాలీలు నిషేదం

- డీజే యజమానులకు కౌన్సిలింగ్



కౌన్సిలింగ్ ఇస్తున్న వికారాబాద్ సీఐ భీమ్ కుమార్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** జిల్లాలో పంచాయతీ ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయడంలో భాగంగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని డీజే యజమానులు మరియు ఆపరేటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఏర్పాటు చేసి బ్యాండోవర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు డీజే నిర్వహకులకు ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుమతుల విధానం, మరియు నిషేధిత చర్యల గురించి పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు పూర్తిగా నిషేధమన్నారు. అటువంటి ర్యాలీలలో డీజే సౌండ్ సిస్టమ్ వాడితే వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనుమతి లేకుండా ఎక్కడైనా భారీ శబ్దంతో సంగీత పరికరాలు వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 444 ఓట్ల మెజార్టీతో గోపాల్‌పూర్ సర్పంచ్

# బోయిని మంజుల విజయం

పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 12): పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ నూతన సర్పంచ్ బోయిని మంజుల 444 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామ పంచాయతిలో మొత్తం 786 ఓట్లు ఉన్నాయి. అందులో బోయిని మంజులకు 599 ఓట్లు, బోయిని రాజేశ్వరికి 135 ఓట్లు చాకిలి మహేశ్వరికి 3 ఓట్లు, నోటా -1 చెల్లనివి మొత్తం 16 ఓట్లు ఉన్నాయి. అందుల్లో గోపాల్‌పూర్ సర్పంచ్ అభ్యర్థి బోయిని మంజుల 444 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వద్దకు వెళ్లగా ఎమ్మెల్యే శాలువతో సర్పంచ్ బోయిని మంజులతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉ అధ్యక్షుడు ధారాసింగ్, జిల్లా యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఐదేళ్లపాటు సేవకురాలిగా పనిచేస్తా...

- కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి...
- రూప్ ఖాన్ పెట్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజలమ్మ రాంచందర్...



బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజలమ్మ రాంచందర్.



బిఆర్ఎస్ శ్రేణులులతో కలిసి గ్రామంలోఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజలమ్మ రాంచందర్.



ఓటును అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజలమ్మ రాంచందర్

**పరిగి. మేజర్ న్యూస్,(డిసెంబర్ 12):** ఈ నెల 17న జరగనున్న గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో రూప్ ఖాన్ పెట్ గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ఒక సేవకురాలిగానిగా పనిచేస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గాలిగూడెం అంజలమ్మ రాంచందర్ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రూప్ ఖాన్ పెట్ గ్రామాభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామని తెలిపారు. ఈసారి అవకాశం కల్పించి తనను గెలిపిం చాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. మీ అమూల్యమైనఓటు ను కత్తెర గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఆదరించండి...అభివృద్ధి చేస్తా...

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బోయిని రాములు



మాదారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోయిని రాములు.

**పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** ఆదరించి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాదారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, మాజీ సర్పంచ్ బోయిని రాములు అన్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే మాదారం గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాదారం గ్రామ సర్పంచ్‌గా మరో సారి పోటీ చేసే అవకాశం వచ్చిందని అందుకు గ్రామ ప్రజలు అందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులను చేసినట్లు తెలిపారు. అవకాశం కల్పిస్తే మాదారం గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని తెలిపారు. తాగునీరు, రహదారుల మరమ్మతులు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానన్నారు.



కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మాజీ సర్పంచ్ బోయిని రాములు



# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

## : కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

## జాఫర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్...

**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 12).** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలని పరిగి మండలం జాఫర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి చాకలి మహేష్ కుమార్ గ్రామస్థులకు విజ్ఞప్తి చేశా రు. శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనపై దయవుంచి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు ప్రజాసేవ చేయడమే తన ధ్యేయమన్నారు. మీ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఓటర్లను కోరారు.

# అవకాశం ఇస్తే కార్పొరేటర్‌గా పోటీ చేస్తా మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్12) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ను జిహెచ్ఎంసిలోకి విలీనం చేసి బండ్లగూడ జాగిర్ సర్కిల్ గా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా బండ్లగూడ జాగిర్ సర్కిల్ మూడు డివిజన్లుగా ఏర్పాటు కావడంతో మాజీ కార్పొరేటర్లు తాము కూడా పోటీ చెయ్యాలని ఆశ ఉన్నప్పటికీ ఎవరికి టికెట్ వస్తుందో. ఏ డివిజన్ లో ఏ రిజర్వేషన్ వస్తుందో అన్న ఆలోచనలతో ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా అప్పటికి డివిజన్ 123 ఎస్సీ రిజర్వేషన్ వస్తే తాను పోటీలో ఉంటానని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగిర్ సర్కిల్ 123 లో ఎస్సీ రిజర్వేషన్ వస్తే తాను పోటీ చేస్తానని అన్నారు. గతంలో తాను మాజీ కార్పొరేటర్ గా ఉన్నప్పుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, మేయర్ల సహకారంతో ఒకటో వార్డును కార్పొరేషన్ లో అత్యధిక నిధులతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరో మారు తనకు అవకాశం వస్తే ప్రజల సహకారంతో జిహెచ్ఎంసి కార్పొరేటర్ గా పోటీ చేస్తానని వెల్లడించారు.

# గ్రామంలో అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- అందుబాటులో ఉండే నాయకుడు శ్రీనివాస్
- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- సోసైటి చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) : అమ్మ, అన్న, అక్క, తమ్ముడు అంటూ అందరిని ఆప్యాయంగా పలకరించే మంచి వ్యక్తి మన గౌడిచర్ల శ్రీనివాస్ అని, అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే ముడిమ్యాల గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ అన్నారు. ముడిమ్యాల సర్పంచ్ అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్‌కు మద్దతుగా శుక్రవారం ముడిమ్యాల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఓటుతో ఆదరించి దీవిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. మన అభ్యర్థి అందరికి అందుబాటులో ఉంటారని, ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు సొంత నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, ప్రత్యేకంగా మిషన్ భగీరథ నీటి పైపులు వేయడం జరిగిందన్నారు.గ్రామంలో ప్రభుత్వం, గ్రామ పెద్దలు స్వంత నిధులతో ఉత్సవాలు చేయడం జరిగిందన్నారు. స్వంత నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్ వేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 2జతల యూనిఫాం, షూ,టై,బెల్ట్ ఇచ్చామన్నారు. ఎస్సీ కాలనీలో నాలా పైపు లైన్ వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిల అమలులో భాగంగా 200యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం,మహిళా సంఘాలకు రూ.20లక్షల వడ్డిలేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముడిమ్యాల గేట్ నుండి మేడిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మల్కాపూర్ నుండి ముడిమ్యాల వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రామాలయం నుండి కుమ్మెర వరకు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గౌడిచర్ల శ్రీనివాస్‌ను గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈప్రచారంలో మండల



ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ హరిఫ్ మియా, మైనార్టీ మండల అధ్యక్షులు వాజిద్, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె సుదర్శన్‌రెడ్డి, మల్గాని సత్యం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌గా గెలిపించండి అభివృద్ధి చేస్తా: గౌడిచర్ల శ్రీనివాస్

ముడిమ్యాల సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, సర్పంచ్‌గా గెలిపిస్తే అధికార కాంగ్రెస్ పార్టీతో నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.అంబేద్కర్ విగ్రహం నుంచి రామాలయం వరకు 20ఫీట్ల సీసీ రోడ్డు, ఎస్సీ స్మశానవాటికలో బోరు, స్నానపు గదులు, ఎర్రవల్లి పద్మరావు పొలం నుండి సూర్యపేట మహేందర్ పొలం వరకు కల్వర్టు, ముడిమ్యాల గేట్ నుండి మేడిపల్లి వరకు జరుగుతున్న రోడ్డు పనులు పూర్తి కాగానే రోడ్డుకు ఇరువైపుల ముడిమ్యాల నుండి రావులపల్లి వరకు వీధి దీపాలు, మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. కొత్త కాలనీల్లో భూగర్భ డ్రైనేజ్, మిషన్ భగీరథ లైన్, విద్యుత్ స్తంబాలు, గ్రామంలో ప్రతి వీధికి కరెంట్ స్తంబం, వీధి లైట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు కావాల్సిన అన్ని సధుపాయాలు కల్పిస్తామన్నారు. కొత్తగా పెళ్లి చేసుకునేవారికి పుస్తెమెట్టెలు, రూ.25వేలు ఇస్తామని చెప్పారు. గ్రామంలో పుట్టిన ప్రతి బిడ్డకు రూ.21వేలు ఇస్తానని తెలిపారు. కుల,ఆధాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమిస్తామన్నారు. ముడిమ్యాల నుండి ఎల్కగూడ వరకు,ముడిమ్యాల నుండి పెద్ద మంగళారం వరకు ప్రభుత్వ నిధులతో రోడ్డు చేయిస్తామని అన్నారు. చాకలి అమృత ఇంటి నుండి సంకేపల్లి అంతమ్మ ఇంటి వరకు నాలా పైపు లైన్ (గుమ్మలు) వేయడం జరుగుతుందని, గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను, స్తంబాలను వేరే చోటుకు మారుస్తామని హామీ ఇచ్చారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### బండరావిరాల సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగ్ రావు



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబరు12) : అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంగారి నర్సింగ్ రావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో శుక్రవారం పలు వార్డుల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువకులు, మహిళలు, వృద్దుల వద్దకు వెళ్లిన నర్సింగ్ రావు తన బాటు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని దండం పెట్టి వేడుకున్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నాడు. గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు. తాను ఎన్నికల్లో గెలిచి సంపదించుకోవటానికి రాలేదని, గ్రామానికి సేవచేయటానికి ముందుకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కావాడి శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

### -గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) : ఆదరించండి అభివృద్ధి చేస్తానని గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ అవ్వ.... తాత...అమ్మ,అక్క అంటూ నేను మీ వెంట ఉంటా.... నన్ను దీవించండి .... అని ఓటర్లకు భరోసా ఇస్తున్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని చెప్పారు. దీవించి అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను.....మీరు ఆదరించి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ కోసం పనిచేస్తానని చెప్పారు. గ్రామంలో అందరిని కలుపుకుని పనిచేస్తానని, మీ ఇంటి బిడ్డగా దీవించాలని కోరారు. గ్రామంలో వృద్ధుల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పిస్తానని తెలిపారు. ఓటుతో నాకు మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గుండాల గ్రామ ప్రజలకు నా జీవితం అంకితం

### -ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి -సర్పంచ్ అభ్యర్థి తిప్పని కాంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 12) : గుండాల గ్రామ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే గ్రామ ప్రజల కోసం కష్టపడి పనిచేస్తానని సర్పంచ్ తిప్పని కాంత్‌రెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజలకు నా జీవితం అంకితమని, సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానన్నారు. పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లు, వీధి దీపాలు, యువతకు క్రీడలో, ఉపాధి అవకాశాల్లో ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందించడమే పనిగా పెట్టుకుంటానని తెలిపారు. నన్ను ఆశీర్వాదించి ఓటు వేస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అనుభవం ఉన్న నాయకుని గెలిపించుకుంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు.గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టి తీసుకురావాలని సూచించారు.గ్రామంలోని వృద్దుల ఆరోగ్యం కోసం ఉచిత మీ అమ్యూలమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

# నిరంతరం ప్రజలకు సేవకునిగా పనిచేస్తా

### సుల్తాన్ పల్లి నూతన సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్





శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) : నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తూ వారి సేవకుడిలా వెన్నంటి ఉంటానని శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎలగని ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో ఆయన అభిమానులు కలిసి అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సత్కారం చేశారు ఈ సందర్భంగా సుల్తాన్ పల్లి గ్రామ ప్రజలకు తన వెన్నంటి ఉండి నడిపించిన తన అభిమానులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధి కోసం తన శాయశక్తుల ప్రయత్నం చేస్తాను నాపై నమ్మకం ఉంచి నాకు ఈ గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు అప్పజెప్పిన సుల్తాన్ పల్లె గ్రామ ప్రజలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ... నా దృష్టికి వచ్చిన నా పరిధిలోని పనులను ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరం సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలగం ప్రభాకర్ గౌడ్ అన్నారు.

సూర్య
www.suryaa.com



## ఓటరు జాబితా నాణ్యతకు మ్యాపింగ్ కీలకం

# పురోగతిని మెరుగుపర్చాలి

- 15 శాతం వద్ద ఉన్న మ్యాపింగ్ సమయానికి పూర్తి చేయాలి

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 12):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 పాత ఓటరు జాబితాను 2025 నూతన జాబితాతో అనుసంధానించే మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత శ్రద్ధతో, ఖచ్చితత్వంతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎఆర్ఓలు, ఈఆర్ఓలకు సూచించారు.

శుక్రవారం ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ జేఎల్బీ హరిప్రియలు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో డిప్యూటి సిఈఒ హుస్సేన్, ఐటి సెక్షన్ అధికారి చిరంజీవుతో కలిసి ప్రధాన ఎన్నికల అధికారి మ్యాపింగ్ పురోగతిని పరిశీలించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటివరకు 15 శాతం మాత్రమే పూర్తైందని, ఈ పురోగతిని తప్పనిసరిగా మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే రెండు వారాల్లో కనీసం 30 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎఆర్ఓలు, ఈఆర్ఓలకు సూచించారు. బిఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలు నిర్దిష్టంగా ఇవ్వాలని, ఇంటింటి పరిశీలనను వేగవంతం చేయాలని తెలిపారు.

బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహించి, అవసరమైతే సంబంధిత వివరాల ఫోటోలను కూడా సేకరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ స్థాయిలో మ్యాపింగ్ పురోగతిని పకడ్బందీగా పారిశీలించాల్సిన అవసరం ఉందని వివరించారు. హౌస్ నంబర్, పేరు, ఎపిక్ నంబర్ ఆధారంగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సెర్చ్ ఆప్షన్లు మ్యాపింగ్ ప్రక్రియను సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు.

అవసరాన్ని బట్టి అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి నియోజకవర్గం ఈఆర్ఓలతో విడిగా మాట్లాడి మ్యాపింగ్ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు.

చివరిగా,... "మ్యాపింగ్ ప్రక్రియలో అవసరమైన సహాయం, మార్గదర్శకత్వం ఏదైనా కావాలన్నా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది" అని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా..

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి..
- చెన్గోముల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ●బురిగేరి శ్రీనివాస్ రెడ్డి





పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బురిగేరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బార్లపల్లి గ్రామంలో మద్దతుదారులతో కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత.. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆర్థిక అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రజలందరికీ 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవ చేస్తానని భరోసా కల్పించారు.

**చెన్గోముల్ గ్రామ సర్పంచ్ గా గెలిపించండి.. శ్రీనివాస్ రెడ్డి:**

1. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజల దాహార్తిని తీరుస్తానని తెలిపారు.
2. విద్యార్థులకు,పోటీ పరీక్షలు రాసే యువకుల కొరకు గ్రామంలో లైబ్రరీని ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచుతానని తెలిపారు.
3. గ్రామంలో జరిగే అన్ని మతాస్తుల పండగల కు ముందుండి సహకరిస్తానని తెలిపారు.
4. గ్రామంలో నూతన పోస్ట్ ఆఫీస్ భవనం నిర్మిస్తానని అన్నారు.
5. బార్లపల్లి గ్రామంలో సన్న, చిన్నకారు రైతుల పొలాలకు వెళ్లే దారులు (రోడ్డు)బాగు చేస్తానని హామీ ఇచ్చారు.
6. పాఠశాలకు విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వనరులు కల్పిస్తానని తెలిపారు
7. యూత్ సభ్యులకు ఒక ప్లే మినీ గ్రౌండ్ ఏర్పాటు చేస్తానన అన్నారు.
8. మన గ్రామంలో ఉన్న ప్రభుత్వ దవాఖాన లో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యం అందించడానికి రాత్రి సమయంలో ఒక డాక్టరు ను అందుబాటులో ఉండే విధంగా చూస్తానని తెలిపారు.అదేవిధంగా ఉచిత అంబులెన్స్ ఏర్పాటుకు చొరవ చూపుతానని అన్నారు.
9. కులమతాల కత్తితంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.
10. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా తాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులు చేపడతానని అన్నారు.
11. గ్రామంలోని గ్రేవీయాడుకు ప్రహరీ గోడ నిర్మిస్తానని తెలిపారు.
12. బస్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తానని అంతేకాకుండా మెయిన్ రోడ్డు కిరువైపులా వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు
13. నేర నియంత్రణ కొరకు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు%ఎబ% కృషి చేస్తానని తెలిపారు.మీ గ్రామ యువకుడినైనా నాకు ఒక్క అవకాశం కల్పించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి ,నవీన్, దయాకర్ రెడ్డి ,శ్రావణ్, అనంతయ్య, రాములు, మల్ రెడ్డి ,యువజన సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బసిరెడ్డి పల్లి గ్రామ అభివృద్ధి కోసం

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి...

- ఓయూ జేఏసి నాయకులు డాక్టర్ రాంచందర్...



పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 12). రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మన గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవాలంటే అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి అప్పోజి గూడెం పల్లవి విజయ్ కుమార్ ను గెలిపించాలని ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ రామచందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం బసిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బసిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు గ్రామ ప్రజలు మద్దతు తెలిపాలని ఆయన కోరారు. ప్రజాపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అందుతున్నాయని గ్రామం అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి 17వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికలో పల్లవి విజయ్ కుమార్ భారీ మెజారిటీతో ను గెలిపించాలని ఆయన కోరారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న రాంచందర్

## గడిసింగాపూర్ గ్రామాన్ని

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

- అధికార పార్టీకి ఒక్క ఛాన్స్ ఇవ్వండి.... ● ఉంగరం గుర్తు

సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు....



గడిసింగాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు.

పరిగి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12 ). పరిగి మండలంలోని గడిసింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని మార్పు చేసి చూపిస్తానని గడిసింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు కోరారు. శుక్రవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఉంగరం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించాలని గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాన్నారు. సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించాలని, గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

గ్రామ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంచే గ్రామంలోని సీసీరోడ్డులు, మురికినీరు నిలువలు లేకుండా డ్రైనేజీ నిర్మాణం, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానన్నా రు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గడిసింగాపూర్ గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే సేవకురాలిగా పని చేస్తానని తెలిపారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి గోధుమ గడ్డ అలవేలు నర్సింలు.

## భగవద్గీత పఠనం పోటీలో సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు గీతా జయంతి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలో ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు భారతీయ ఇతిహాసాల పైన అవగాహన కల్పిస్తున్నాము వెల్లడించారు. గీత జయంతి సందర్భంగా వివేకానంద కేంద్రం కన్యాకుమారి కౌశలం నుండి ఆచార్యులు అరుణ్ గౌడ్ తమ పాఠశాలలోని విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు పై శిక్షణ ఇచ్చారని తెలిపారు. వారు ఇచ్చిన శిక్షణతో భగవద్గీత శ్లోకాల పోటీలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను అందుకున్నారన్నారు. తమ పాఠశాల విద్యార్థుల కు ఇన్ని బహుమతులు రావడం సంతోషంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ గజరే, వినోద్ చౌగలే, అశోక్ గజరే, రామ్ సింగ్, ప్రధాన ఉపాధ్యాయులు మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా...

- నాయకుడిగా కాకుండా.... గ్రామానికి సేవకుడిగా పని చేస్తాం - గోపులారం ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి రవీందర్ రెడ్డికి ప్రజల మద్దతు

- రవీందర్ రెడ్డిని సర్పంచ్గా గెలిపించాలి : మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ - కురుమటోళ్ల బొందలు తీసి బతుకమ్మ కుంట నిర్మాణం

- గ్రామానికి ఉచిత ఎలక్ట్రిక్ ఆటో ఏర్పాటు - గ్రామంలో హనుమాన్ మందిర్ నిర్మాణం - ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు వినతి



శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 12)...... సర్పంచ్ గా అవకాశం ఇస్తే గోపులారం గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని గోపులారం సర్పంచ్ అభ్యర్థి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆయన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ని కలుస్తూ తాను గతంలో మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, తనకు కూడా అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన కుటుంబం గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ తాము ముందు ఉంటామని ఓటర్లకు వివరిస్తున్నారు. తనకు సర్పంచ్గా అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గతంలో సర్పంచ్గా ఉన్న పొడవు శ్రీనివాస్ కు ఎలా అవకాశమిచ్చారో, తమకు కూడా ఒకసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. తమ ప్రచారంలో ఓటర్లు తమకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గ్రామానికి గతంలో చేసిన అభివృద్ధి పనులే తమకు సర్పంచ్ గా గెలిచే అవకాశం ప్రజలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ గతంలో ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశారని, తనకు అవకాశం వస్తే మరిన్ని నిధులు తెచ్చి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అన్నారు. తమ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గతంలో మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ తొల బొంద తీసి గ్రామపంచాయతీ నిర్మాణానికి కృషి చేశారని, తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే కురుమటోళ్ల బొందలు తీసి గ్రామానికి బతుకమ్మ కుంట ను నిర్మిస్తామని అన్నారు. గ్రామానికి ప్రజల కోసం గోపులారం నుండి ఐబిఎస్ కాలేజ్ వరకు ఉచిత ఎలక్ట్రిక్ ఆటో ఏర్పాటు చేస్తామని, గ్రామంలో హనుమాన్ మందిర్ నిర్మాణానికి కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి కుటుంబానికి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. గ్రామంలో వివాహం చేసుకునే పేదింటి కుటుంబం ఆడపిల్లకు తాటిబొట్టు అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## శేరిగూడ సర్పంచ్గా విజయం దిశగా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి మైలారం గంగాభవాని సత్యనారాయణ

-సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా -నాయకుడిగా కాకుండా.... గ్రామానికి సేవకుడిగా పని చేస్తాం

-శేరిగూడలో ఇంటింటి ప్రచారంలో మైలారం గంగాభవాని సత్యనారాయణకు ప్రజల మద్దతు -బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు వినతి



శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 11) సర్పంచ్ గా అవకాశం ఇస్తే శేరిగూడ గ్రామాన్ని మండలంలోని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని శేరిగూడ సర్పంచ్ అభ్యర్థి గంగాభవాని సత్యనారాయణ అన్నారు. బుధవారం రోజున ఆయన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటర్ని కలుస్తూ తాను గతంలో సర్పంచ్ గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ, తిరిగి తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. తన కుటుంబం గత పది సంవత్సరాల నుండి గ్రామానికి సేవ చేస్తున్నామని, గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ తాము ముందు ఉంటామని ఓటర్లకు వివరిస్తున్నారు. తిరిగి తమ కుటుంబానికి సర్పంచ్గా అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గతంలో సర్పంచ్ తమకు ఆశీర్వదించి ఎలా అవకాశమిచ్చారో, తిరిగి తమకు మళ్లీ అవకాశం ఇవ్వాలని ఓటర్లను అడుగుతున్నారు. తమ ప్రచారంలో ఓటర్లు తమకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను గ్రామానికి గతంలో చేసిన అభివృద్ధి పనులే తమకు తిరిగి అవకాశం ప్రజలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం నుండి కోట్ల రూపాయలు నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, తిరిగి అవకాశం వస్తే మరిన్ని నిధులు తెచ్చి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అన్నారు. తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.




## మీర్ పేట్ కార్పొరేషన్ డివిజన్ల్ల విభజనపై భాజపా ఆందోళన - "డివిజన్ బౌండరీల్లో అసమానతలు.. సవరణకు డిమాండ్"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):మీర్ పేట్ సర్కిల్లో మూడు కొత్త డివిజన్లుగా (58) ప్రశాంతి హిల్స్ (59) జిల్లెలగూడ (60) మీర్ పేట్ విభజిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిపాదనపై అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది.

మీర్ పేట్ కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశానికి పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముకేశ్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. డివిజన్ బౌండరీల్లో అసమానతలు..సవరణకు డిమాండ్ చేశారు.కొత్తగా నిర్ణయించిన డివిజన్ సరిహద్దుల్లో ప్రజలకు నష్టం జరుగుతున్న అంశాలు ఉన్నాయని నేతలు అభిప్రాయపడ్డారు.ఈ అవకతవకలను సరిచేయాలని కోరుతూ భాజపా ప్రతినిధి బృందం శుక్రవారం మీర్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నాగమణి కి ప్రత్యేక లేఖను అందజేశారు.ఈ సమావేశంలో పలు విభాగాల నేతలు మాట్లాడారు..ప్రజాభివృద్ధి దృష్ట్యా డివిజన్ బౌండరీలు సవరించాల్సిన అవసరాన్ని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, స్థానిక స్థాయిలో న్యాయం జరిగేలా సరిహద్దులను పునర్విమర్శించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కీలక నాయకులు

మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, వరుకుప్పల బుచ్చిరాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్,



ముత్తంగి కరుణానిధి, మీర్ పేట్ ప్రధాన కార్యదర్శులు ద్యాసాన్ని తిరుపతి రెడ్డి, ఇంద్రావతి రవి నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కీసర హరినాథ్ రెడ్డి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, చెవ్వ శ్రావణ్, కిషోర్, అమర్నాథ్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, గౌరీశంకర్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, గాజుల మధు, బెల్లంకొండ నాగరాజు, కుందనము లతాశ్రీ, హరిత రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్, కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, విక్కి సాగర్, ప్రదీప్, గోలి శ్రీనివాస్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, నవీన్, ప్రశాంత్, రంగారెడ్డి, సుధాకర్, దామోదర్ రెడ్డి, కె. మల్లేష్, మల్లేష్ యాదవ్, సత్య ప్రకాష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో "క్రిసలిస్ డే" సందడి

"వినూత్న విద్యా విధానానికి చిన్నారుల అద్భుత ప్రదర్శనలు ఆకర్షణ"




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):బడంగ్ పేట్‌లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో ప్రైమరీ విద్యార్థుల "క్రిసలిస్ డే" కార్యక్రమం జోష్‌గా, సందడిగా నిర్వహించారు. సాంప్రదాయ బోధనకు భిన్నంగా, విద్యార్థుల ఆత్మవిశ్వాసం%–%అన్వేషణ%–%ప్రయోగాలకు ప్రాధాన్యం కలిగిన క్రిసలిస్ పద్ధతిలో పిల్లలు సాధించిన పురోగతిని తల్లిదండ్రుల ముందుంచడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లార్డ్స్ పాఠశాలల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లార్డ్స్ పాఠశాలలపై చూపుతున్న ప్రేమ, నమ్మకం, తోడ్పాటు తల్లిదండ్రులకు మా హృదయపూర్వక అభివందనాలు. విద్యను ప్రయోగాత్మక దృష్టితో, ఆధునికతను జోడించి అందించడం క్రిసలిస్ లక్ష్యం అని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన పురోగతిని మీ ముందుంచడం మా ఆనందం,అని తెలిపారు.క్రిసలిస్ ప్రాజెక్టులలో విద్యార్థులు వివిధ ప్రయోగాలు, కాన్సెప్ట్‌లను ఆత్మవిశ్వాసంగా వివరించగా, తల్లిదండ్రులు పిల్లల ప్రతిభ, వారి ప్రదర్శన శైలి చూసి ప్రశంసలు కురిపించారు.పాఠశాల ప్రతినిధుల సమన్వయంతో విజయవంతమైన వేడుకగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సానుభూతితో కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే

"మాజీ మేయర్ పితృవియోగం సందర్భంలో పరామర్శ"



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): మీర్ పేట్ కేంద్రంలో ఉన్న మాజీ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ తండ్రి మరణించిన విషాద నేపథ్యంలో, మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం చౌహాన్ నివాసానికి వెళ్లి పరామర్శించి,సానుభూతితో కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే.ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. మృతుడి సేవలను స్మరించుకుంటూ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మీర్ పేట్ సర్కిల్ బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, గోపి యాదవ్, మహిళా అధ్యక్షురాలు సునీత, బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బాలాపూర్‌లో 14 ఏళ్ల బాలుడు అదృశ్యం

"అలిగి ఇంటి నుంచి వెళ్లి మాయం.. పోలీసులు కేసు నమోదు, గాలింపు ముమ్మరం"

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):బాలాపూర్ ప్రాంతంలో 14 ఏళ్ల బాలుడు అదృశ్యమై కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో తండ్రి రషీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సుధాకర్ వెల్లడించిన వివరాలు.. దేవతలగుట్ట ఫ్రెండ్ హిల్స్ కాలనీలో నివసించే మహమ్మద్ అద్నాన్ (14), శివాజీ చౌక్‌లోని సన్ గ్లేం స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు, ఇంట్లో గొడవ పడడంతో బయటకు వెళ్లిన బాలుడు తిరిగిరాలేదనీ తెలిపారు. డిసెంబర్ 7 (ఆదివారం) ఉదయం సుమారు 11 గంటలకు ఇంట్లో గొడవ జరిగి, ఆగ్రహంతో అద్నాన్ బయటకు వెళ్లిపోయాడనీ అనంతరం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాల్లో తీవ్రంగా వెతికినా ఫలితం లేకపోవడంతో బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి ఇటీవలికాలం కదలికలు, సీసీటీవీ ఫుటేజ్, పరిసరాల వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారనీ,అచూకీ తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి కోరారు. అద్నాన్ ఆచూకీ తెలిసిన వారు వెంటనే బాలాపూర్ పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శామీర్‌పేటలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

- వేల్పుల శ్రీనివాస్ పటేల్ జిల్లా అధ్యక్షుడు
- చాట్లపల్లి నర్సింగ్ రావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక
- పదవి హోదా కాదు... బాధ్యత సేవతోనే పదవికి వన్నె వస్తుంది
- రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్



**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (డిసెంబర్,12):** కుల సంఘం బాధ్యతలు చేపట్టడం అంటే ధైర్యం, నిబద్ధత అని, సేవాభావంతో పనిచేసేవారికి పదవి ఇస్తే ఆ పదవికి వన్నె పెరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, అఫెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం అలియాబాద్ చౌరస్తాలోని శుభం గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో గౌరవ అధ్యక్షులు మామిండ్ల శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్, మీసాల చంద్రయ్య పటేల్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పటేల్, బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ పటేల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ,... మున్నూరుకాపులంతా ఏకతాటిపైకి వచ్చి సమ్మతితో నాయకత్వాన్ని అందించడం సమాజ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. బిసి మూమెంట్ బలోపేతంగా సాగుతున్న ఈ సమయంలో సమాజం మరింతగా ఏకతాటిపై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షునిగా వేల్పుల శ్రీనివాస్ పటేల్‌ను, ప్రధాన కార్యదర్శిగా చాట్లపల్లి నర్సింగ్ రావును, ఉపాధ్యక్షులుగా పాదం వెంకటేశ్వర్లు పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ,... నాపై ఉంచిన నమ్మకానికి పెద్దలకు, అన్నదమ్ములకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని చెప్పారు.

అదే వేదికపై మామిండ్ల శ్రీనివాస్ పటేల్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రంగారెడ్డి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పురుషోత్తం రావు పటేల్ నియమించారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, కాంగ్రెస్ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు తూము వినయ్ పటేల్, బిజెపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు దివాకర్ పటేల్, పోతం వెంకటేశ్వర్లు పటేల్, సామల వేణు పటేల్, పర్వతం సతీష్ పటేల్, గౌనె శ్రీనివాస్ పటేల్, బుద్ది సత్తయ్య పటేల్, ముత్యాల రాజశేఖర్ పటేల్, ఆకుల సత్యనారాయణ పటేల్, బల్లెపుల చంద్రశేఖర్ పటేల్, ఆకుల సురేష్ పటేల్, ఇందూరి తిరుపతి పటేల్, కర్ర వెంకన్న పటేల్, యంజాల పద్మయ్య పటేల్, చాట్లపల్లి నర్సింగ్ రావు పటేల్, చిందం మహేందర్ పటేల్, తోట నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలుపుకున్న సుందర్ అనిల్...

- అబ్బాయి పెండ్లి కానుక కింద ఇద్దరు పెండ్లి కొడుకులకు రూ.55,116 చొప్పున అందజేత



**వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12):** కరీంపూర్ గ్రామ ప్రజలకు కోట్పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో అబ్బాయి పెళ్లి కానుక కింద రూ.55,116 చొప్పున ఇద్దరికి అందజేశారు.కరీంపూర్ గ్రామానికి గోలి శేరిఫ్ కుమారుడు ఆరీఫ్ పెళ్లి కి 55,116 అందజేశారు.అదేవిధంగా హమ్మద్ హుస్సేన్ మనుమడు మైబు కొడుకు ఆర్బాస్ పెళ్లి కి రూ.55,116 అందజేశారు.ఇంత మంచి అవకాశం కల్పించినందుకు కరీంపూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదములు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో 8 పథకాలు ఇలాగే కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంపూర్ సర్పంచ్ అభ్యర్థి సదత్ పటేల్,గ్రామ పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం...

- గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వండి...
- ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి..
- చెన్గోముల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి.. యాదగిరి గౌడ్



**పూడూర్ మేజర్ న్యూస్,(డిసెంబర్ 12):** ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి యాదగిరి గౌడ్ ప్రజలను కోరారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తమ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమకు అవకాశం ఇచ్చి సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు.గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. మండలంలోనే చెన్గోముల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని తెలిపారు గ్రామంలో ఏ సమస్యలు తలెత్తకుండా చూస్తానని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.

**చెన్గోముల్ గ్రామ సర్పంచ్ గా గెలిపించండి.**
**యాదగిరి గౌడ్**

1. గ్రామ ప్రజలందరికీ తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ప్లాంట్ నిర్మిస్తాను నిర్మిస్తానని హామీ ఇచ్చారు.
2. గల్లి గల్లికి బోరు ప్రతి బోరుకీ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతానని అన్నారు.
3. గ్రామంలోని అన్ని కాలనీలలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.
4. ప్రతి వార్డు కి కొత్త గా సి సి రోడ్డు నిర్మాణంతోపాటు పాత రోడ్లకి మరమత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు.
5. అన్యమత ప్రజలను గౌరవిస్తూ జరిగే పండగలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ఆధ్యాదిమిక కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇస్తానన్నారు.
6. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించిన పదో తరగతి విద్యార్థులకి ప్రోచాహకరంగా నగదు బహుమతి అందచేస్తాను అని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు.
7. గ్రామంలోని విద్యార్థులందరికీ పోటీ పరీక్షలు రాసే యువకులకు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని అన్నారు.
8. గ్రామంలో ఎల్లప్పుడూ పచ్చదనం పరిశుభ్రతకి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కల్పిస్తానని చెప్పడం జరిగింది.
9. గ్రామంలో పశువుల దవాఖానా తో పాటు వాటికి తగిన మందులు అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని తెలిపారు.
10. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అన్నారు.



11. కల్యాణ లక్ష్మి ,ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు,రేషన్ , తదితర పథకాలు అర్హులైన ప్రజలందరికీ నిస్వార్థంతో ఇస్తాను అని అన్నారు.
12. తెలంగాణ సాయుధ పోరాట యోధులు పండుగ సాయన్న ముదిరాజ్, సర్వాయి పాపన్న గౌడ్,చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, తదితర యోధుల జయంతి లని ప్రజాందరితో నిర్వహిస్తానని తెలిపారు ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో లింగప్ప సుధాకర్ గౌడ్, కన్నయ్యల రాజు అర్జున్ యువజన సంఘాల సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతా...

- గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..
- 3వ,వార్డు సభ్యులు కురువ రమేష్..





**పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 12):** గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కురువ రమేష్ కాలనీ వాసులను కోరారు. పూడూర్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ పరిధిలో గల మూడో వార్డు అభ్యర్థి కురువ రమేష్ ఇంటింటికి తిరిగి గౌను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనను వార్డు సభ్యునిగా గెలిపిస్తే ఏ సమస్య లేకుండా చూస్తానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. వార్డు అభివృద్ధి కొరకు తన సొంత నిధులతో కాలనీ మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కాలనీ ప్రజల అత్యవసర సేవా కొరకు లక్ష రూపాయలు కేటాయించి వారి అవసరాల నిమిత్తం వినియోగించుకొని తిరిగి జమ చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు.కాలనీ ప్రజల అభివృద్ధి కొరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు తోపాటు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గ్రామ సర్పంచికి సహకరిస్తూ గ్రామ అభివృద్ధి తో పాటు తమ వాడను కూడా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని అన్నారు.ఈ నెల 17న జరిగే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో తమ గౌను గుర్తుతో పాటు సర్పంచ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# రావిర్యాలలో ధిమ నిలయ్య సర్పంచ్ అభ్యర్థికి 500 ఓట్లతో విజయం

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిసెంబరు 12): మండల పరిధిలోని రావిర్యల లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ధీమా నిలయ్యా 500. ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గ్రామంలో మొత్తం 10. వార్డులకు గాను 9 వార్డులను కైవశం సర్పంచ్ ధీమా నిలాయ్యా చేసుకొన్నారు. ఈ రోజు ఉదయం స్థానిక ఎమ్మెల్యే శంకరన్న ను కలిసి సర్పంచ్ నిలయా ఎమ్మెల్యే శంకర్ ను సన్మానం చేశారు.

# చల్లా లింగారెడ్డి పాఠశాలలో ఏటీఏ సేవా కార్యక్రమాలు

## "అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు.. మౌలిక సదుపాయాల అభివృద్ధికి భరోసా.."





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 12): మీర్ పేట్ సర్కిల్లోనీ జిల్లెలగూడ డివిజన్ పరిధిలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో, అమెరికా తెలుగు సంఘం ( ఏ టీ ఏ) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ, అలాగే పాఠశాల మౌలిక సదుపాయాల విస్తరణకు ఆట ప్రతినిధులు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్యే సబితా రెడ్డి,ఏ టీ ఏ అధ్యక్షులు చల్లా జయంత్ రెడ్డితో పాటు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పలువురు నేతలు అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అని ఏ టీ ఏ సభ్యులు ప్రశంసించారు. అర్హులైన 63 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. పాఠశాల పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఏ టీ ఏ ప్రతినిధులు, మౌలిక సదుపాయాల్లో ఉన్న లోపాలను త్వరగా తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు అదృష్టవంతులు%ా% ఉన్నత విద్యకు అన్ని అవకాశాలు సిద్ధం మని ఎమ్మెల్యే సబితా అన్నారు.ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ అదృష్టవంతులు. ఇదే ప్రాంతంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, మన నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యకు విస్తృత అవకాశాలు కల్పించాం.మనమే అమెరికాకు వెళ్లాల్సిన అవసరం లేదు%ా% అమెరికాలో ఉన్నవారు మన అభివృద్ధికి స్ఫూర్తిగా రావాలనే స్థాయికి ఎదగాలి అని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఏ టీ ఏ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్పులతాండ సర్పంచ్‌గా మరోమారు హీరాదేవిదే ఘన విజయం

▸▸ మారుమూల ప్రాంతమైన జర్పులతాండకు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులను రప్పించి లక్షల రూపాయలతో అభివృద్ధికి బీజం వేసిన ఘనత హీరాదేవిదే

▸▸ జి.పి పరిధిలోని జర్పులతాండ, జంగుతాండ, మక్తతాండ, దుబ్బతాండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించినందున్నే మరోమారు ఆమెనే సర్పంచ్‌గా గెలిపిస్తామంటున్నారు : మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కొత్త గ్రామపంచాయతిగా ఏర్పాటుకాబడ్డ జర్పులతాండను లక్షల రూపాయల నిధులతో అభివృద్ధిచేసిన ఘనత జర్పులతాండ మొదటి సర్పంచ్ హీరాదేవి, అప్పటి పాలకవర్గానిదేనని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ అన్నారు. మాడ్గుల మండలంలో మారుమూల ప్రాంతమైన జర్పులతాండకు అప్పటి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పటోల్ల సబితా ఇంద్రారెడ్డిలతో పాటు ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులను రప్పించి గ్రామపంచాయతి అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సాధించడం జరిగిందని, ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మద్ధతు అభ్యర్థినీగా పోటీ చేస్తున్న హీరాదేవిని ప్రజలంతా మరోమారు సర్పంచ్‌గా ఎన్నుకుంటామని ఉద్ఘాటిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని జంగుతాండ, మక్తతాండ, దుబ్బతాండ, జర్పులతాండలలో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థినీ జర్పుల హీరాదేవి, వార్డుసభ్యులుగా పోటీచేస్తున్న బిఆర్‌ఎస్ మద్ధతు అభ్యర్థులు, నాయకులతో కలిసి మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా ఆయా తాండాల ప్రజలు, యువత హీరాదేవికి మద్ధతుగా నిలిచి ఈనెల 17న జరిగే ఎన్నికల్లో తామంతా బ్యాట్ గుర్తుకు ఓట్లే వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలుపుతున్నట్లు మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ వివరించారు. సాధారణ ఎన్నికల్లో స్థానికులంతా పార్టీలను చూడకుండ పనితీరుకే పట్టం



గడతారని, జర్పుల హీరాదేవి మొదటి సర్పంచ్‌గా గ్రామపంచాయతి అభివృద్ధికి చేసిన కృషిని ఇక్కడి ప్రజలు మరువలేరని తెలిపారు. ఇప్పటికే గ్రామపంచాయతి ఎన్నికల ఫలితాల్లో బిఆర్‌ఎస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం సాధించినట్లు, ప్రజలందరి ఆధరాభిమానాలతో ఈనెల 17న జర్పులతాండ గ్రామపంచాయతిలో జర్పుల హీరాదేవి గెలుపు మరోమారు ఖాయమని మాజీ ఎంపిపి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న బిఆర్‌ఎస్ మద్ధతు అభ్యర్థులు జర్పుల బీచ్యనాయక్, రాజశేఖర్‌నాయక్, పావని, మోతిరాంనాయక్, విజ్య, భాస్కర్‌నాయక్‌తో పాటు బిఆర్‌ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, ఆయా తాండాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలంతా సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి గెలుపును కోరుకుంటున్నారు

▸▸ దశాబ్ధాల కాలంగా కాంగ్రెస్ నేతగా, మాజీ ఎంపిపిగా మల్రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం ▸▸ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థి మల్రెడ్డికి అండగా నిలిచి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపిస్తామంటున్న గ్రామస్థులు : వివరాలు వెల్లడించిన మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 12): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న దుగ్గింపూడి మల్రెడ్డి గెలుపును గ్రామస్థులంతా కోరుకుంటున్నారని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. దశాబ్ధాల కాలంగా మాజీ ఎంపిపిగా, కాంగ్రెస్ సీనియర్ నేతగా ఆయన అందించిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా గుర్తిండిపోయినట్లు జోజిరెడ్డి వివరించారు. ఈ మేరకు కొత్తబ్రాహ్మణపల్లి గ్రామపంచాయతిలో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థి దుగ్గింపూడి మల్రెడ్డికి మద్ధతుగా మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఏ ఇంటికి వెళ్ళినా ప్రజలు మల్రెడ్డికి అపూర్వస్వాగతం పలికి ఈనెల 17న జరిగే గ్రామపంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొంటున్నట్లు జోజిరెడ్డి వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మల్రెడ్డి మాట్లాడుతూ తనను సర్పంచ్‌గా గెలిపిస్తే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవీ, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో కొత్తబ్రాహ్మణపల్లిని అన్నివిధాలుగా అభివృద్ధిచేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బొమ్ము మంగమ్మనాగయ్య, ఏరువ జోజమ్మబాల్‌రెడ్డి, నాయకులు లూర్ధురెడ్డి, వార్డుసభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

-మోకిలా తాండ సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్ -తాండ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి -విజయం దిశగా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) శంకర్పల్లి మండలంలోని మోకిలా తండాలో సర్పంచ్ అభ్యర్థి లలితా రవి నాయక్ ఇంటింటి ప్రచారంలో దూకుడును పెంచారు. విజయం దిశగా ప్రచారంలో భాగంగా తాండలోని ప్రతి ఇంటికి వెళ్లి తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి, తమకు తాండాను అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. నగరానికి అతి తక్కువ దూరంలో గల మోకిలా తాండ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తాము గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా తాము కష్టపడతామని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. తమకు గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే మండలంలోని ప్రతి గ్రామం కన్నా తండను అభివృద్ధి పథంలో నడిచేలా కష్టపడతామని తెలుపుతున్నారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో మొకిల తండా సర్పంచ్ గా, తమ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తమకు తాండాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థులను అభ్యర్థిస్తున్నారు. యువకులు తమ వెంట ఉండి తమకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా తాము కష్టపడతామని అన్నారు.

# ప్రొద్దుటూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో విజయం వైపు ప్రచారాన్ని కొనసాగిస్తున్న సర్పంచ్ అభ్యర్థి బండ లక్ష్మీ నరసింహ

-నిండు మనసుతో ఆశీర్వదిస్తే - గ్రామానికి సేవకుడిగా పని చేస్తా

-ప్రొద్దుటూరు గ్రామ అభివృద్ధి మా ధ్యేయం -ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి బండ లక్ష్మీ నరసింహ కు ఇంటింటా ఓటర్ల మద్ధతు



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) స్థానిక ఎన్నికల్లో ప్రొద్దుటూరు గ్రామంలో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామానికి నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బండ లక్ష్మి నరసింహ ప్రచారంలో ఓటర్లకు వివరిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా బండ లక్ష్మి నరసింహ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ, గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను వివరిస్తూ తన కత్తెర గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థిస్తున్నారు. సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అందరిని కలుపుకొని పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో మిగిలి ఉన్న వార్డులోని సిసి రోడ్లను పూర్తి చేస్తానని, ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని, గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలన కొనసాగిస్తామని ఓటర్లకు వివరిస్తున్నారు. తనకు గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. జిల్లాలోని ఆదర్శవంతంగా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. గత 15 సంవత్సరాల నుండి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో తమ కుటుంబం గ్రామం సేవలో ఉందని, రాబోయే ఐదు సంవత్సరాలు కూడా తనకు గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఓటర్లను కోరుతున్నారు.